Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 293 విశాఖపట్నం, 10 సెప్టెంబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఇతర జిల్లాల ఉద్యోగు లతో విజయవాడలో ఇంటింటి సర్వే



భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ నగరం అతలాకుతలం అయ్యింది. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేసి ఎంతెంత నష్టం జరిగింది అంటూ పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలోని వరద బాధిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యడానికి ఇతర జిల్లాల నుంచి రెవెన్యూ అధికారులు విజయవాడ చేరుకుంటున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 19 మంది తహసిల్దార్లు, 42 మంది రెగ్యులర్ డిప్యూటీ తహసిల్దార్ల, 67 మంది రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు, 64 మంది వీఆర్ఓలు, 18 మంది రీసర్వే డీటీలు విజయవాడ చేరుకున్నారు. సోమవారం ఉదయం విజయవాడ చేరుకున్న అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేయడానికి రంగంలోకి దిగారు. ఇంకా కొంత మంది అధికారులు సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం విజయవాడ చేరుకునే అవకాశం ఉంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 210 మంది రెవెన్యూ ఉద్యోగులు విజయవాడలో ఇంటింటి సర్వే చెయ్యాలని వారిని డిప్యూటేషన్ పై నియమిస్తూ కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలో వరద పీడిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే ఎలా చెయ్యాలి అని రెవెన్యూ సిబ్బందికి విజయవాడలో ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారని రెవెన్యు శాఖ సీనియర్ అధికారులు తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారులు సుమారు ఐదు రోజుల పాటు విజయవాడలోని వరదపీడిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యనున్నారు. రెవెన్యూ శాఖతో పాటు విద్యుత్, ఎన్నికలు, భూసేకరణ, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయం, పౌరసరఫరాల

(మిగతా 2లో)

## ఢిల్లీ వచ్చిన అబుదాబి యువరాజుతో ప్రధాని మోదీ భేటీ



అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలిద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాల్ రెండు రోజుల పర్యటన కోసం నిన్న భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీతో హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

ఈ సమావేశంలో ఇరువురు నేతలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపినట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇక అబుదాబి యువరాజు భారత్‌కు రావడం ఇదే తొలిసారి. దీంతో ఆయన పర్యటనపై ఆసక్తి నెలకొంది.

ఆయన పర్యటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "భారత్, యూఏఈ మధ్య రాజకీయ, పెట్టుబడి, సాంకేతికత, విద్య, వాణిజ్యం, ఇంధనంతో పాటు వివిధ రంగాలలో మంచి సహకారం ఉందని పేర్కొంది. ఇరు దేశాలు చారిత్రాత్మక సన్నిహిత సంబంధాలను కొనసాగించడం జరుగుతుంది" అని తెలిపింది.

ఇక మోదీతో క్రౌన్ ప్రిన్స్ సమావేశంలో కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, పియూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా యువరాజు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా భేటీ అవుతారు. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మంగళవారం జరిగే బిజినెస్ ఫోరం సదస్సులో కూడా ఆయన పాల్గొననున్నారు.

## రెండవ సారి హైదరాబాద్ కమీషనర్‌గా సీవీ ఆనంద్



హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టడం రెండోసారి. బాధ్యతల స్వీకరణ సమయంలోనే తన లక్ష్యాలను స్పష్టం చేసారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పైన స్పందించారు. నేరస్తులతో గట్టిగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే, నూతన సీపీగా ఆనంద్ ఎంపిక వెనుక భారీ కసరత్తు జరిగినట్లు తెలుస్తోంది. నూతన సీపీగా ఆనంద్ కు ప్రభుత్వం బిగ్ టాస్క్ అప్పగించింది.

**బాధ్యతల స్వీకరణ**

హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ను మరింత మెరుగు పరుస్తామని నూతన సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేసారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని చెప్పారు. వినాయక నిమజ్జనం అనేది హైదరాబాద్‌లో కీలకమన్నారు. వినాయక నిమజ్జనం అనేది ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది తాను ఇంకా ఫైల్ చూడలేదని సీవీ ఆనంద్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్

(మిగతా 2లో)

## జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ అంశంలో ఎల్లుండి తీర్పును వెలువరించనుంది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్ట్ కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల

(మిగతా 2లో)

## గండ్లు పూడ్చిన చోట ఎత్తైన గట్లు : లోకేశ్



అమరావతి : బుడమేరుకు వస్తున్న వరద ఉధృతిపై మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు మరింత వేగవంతమయ్యేలా లోకేశ్ చర్యలు చేపట్టారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో గండ్లు పడిన చోట సీపేజ్ లీకేజీ 500 క్యూసెక్కుల నుంచి 200 క్యూసెక్కులకు వరద నీరు తగ్గిందన్నారు. పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి లోకేశ్ ఆదేశాలతో లీకేజీని అరికట్టేందుకు జియో మెంబ్రేన్ షీట్ వినియోగిస్తున్నారు. సాయంత్రానికి పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు.

వస్తున్న వరదను అంచనా వేస్తూ గండ్లు పూడ్చిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం చేశారు. ఇప్పటికే గండ్లు పడిన చోట 5.7 మీటర్ల ఎత్తు పెంపును చేపట్టగా.. మరో 0.3 మీటర్ల ఎత్తుకు పెంచితే

(మిగతా 2లో)

## జిల్లాలో వర్షాలు వరదలపై అధికారులతోహోం మంత్రి, సమీక్ష





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గత పదిరోజులుగా వర్షాలు,వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసాయని, రాష్ట్ర హెూంశాఖ మాత్యులు వంగలపూడి అనిత పేర్కొన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎస్ పి ఎం దీపికలతో కలిసి నక్కపల్లి తహశీల్దారు కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వర్షాలు, వరదలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదలు రావడం దురదృష్టకరమని, తాండవ రిజ్వాయర్ వద్ద లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించామని మంత్రి తెలిపారు.

ఎంతోమంది దాతలు సహాయం చేస్తున్నారన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంతో పాటు నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం, నక్కపల్లి తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు.

అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్:-08924-222888

నర్సీపట్నం ఆర్డిఓ ఆఫీస్ :- 7075356563

(మిగతా 2లో)

## కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం




కాళింది ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం జరిగింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లోని అన్వర్‌గంజ్-కాస్‌గంజ్ రైలు మార్గంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను కాళింది ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దీంతో పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరీ పీల్చుకున్నారు. కాళింది ఎక్స్‌ప్రెస్ ప్రయాగ్‌రాజ్ నుంచి కాన్పూర్ సెంట్రల్ మీదుగా హర్యానాలోని భివానీకి ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

శివరాజ్‌పూర్ ప్రాంతంలో రైలు పట్టాలపై ఏదో వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే అప్రమత్తమై ఎమర్జెన్సీ బ్రేకులు వేశాడు. అయినప్పటకీ ట్రైన్ సిలిండర్‌ను ఢీకొంది. సమాచారం తెలుసుకున్న కాన్పూర్ పోలీసులు, యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు ప్రక్రియ వేగవంతం చేశారు. అక్కడి పట్టాలపై ఎల్ పీజీ సిలిండర్ తో పాటు పెట్రోల్ బాటిల్, పేలుడు పదార్థాలు, అగ్గిపెట్టెలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆ స్థలంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను సుమారు ఇరవై నిమిషాల పాటు నిలిపివేశారు. ఆ తర్వాత విచారణ నిమిత్తం మళ్లీ కాన్పూర్‌లోని బిల్హార్ స్టేషన్‌లో కొంతసేపు ట్రైన్‌ను నిలిపివేసినట్లు అధికారులు వివరించారు.

**నిందితులకు కఠిన చర్యలు తప్పవు..**

ఇక, ఈ సంఘటనపై కాన్పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే ఇద్దరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తు కోసం ఐదు పోలీసు బృందాలను

(మిగతా 2లో)

## విజయవాడ వరద బాధితులకు జీవీఎంసీ సిబ్బందిచే సరుకులు పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో వరద బాధితులకు అందించు సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను వాహనాల ద్వారా బాధితుల ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడమైనదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ విజయవాడ నుండి తెలిపారు.

సోమవారం విజయవాడలోని వరద బాధితులకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో విజయవాడ 64 వార్డు కండ్రిక ఎన్.ఎస్.సి.బోస్ నగర్, ప్రజాశక్తి నగర్, మధురానగర్ తదితర ప్రాంతాలలోని బాధితులకు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప చేతుల

(మిగతా 2లో)

## విశాఖలో పరిస్థితి అదుపులోనే ఉంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలోని ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెందుర్తి మండలంలోని మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ స్థితిగతులను విశాఖ పశ్చిమ ఎంఎల్ఏ గణబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. అనంతరం రిజర్వాయర్ పరివాహక ప్రాంతాలు, గోపాలపట్నంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రిజర్వాయర్ నీటి మట్టం 61 అడుగులు కాగా, ప్రస్తుతం 57.4 అడుగుల మేర నీరు జలాశయంలోకి చేరిందని అన్నారు. ప్రస్తుతం పరివాహక ప్రాంతంలో వర్షాలు లేనందున ఎటువంటి ఇబ్బంది లేదని, పరిస్థితి అదుపులో ఉన్నట్లు చెప్పారు. జలాశయంకు ఉన్న ఆరు గేట్లకు గాను నాలుగు గేట్ల ద్వారా నీటిని దిగువ ప్రాంతాలకు వదిలేందుకు ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ శాఖలు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.రాబోయే రోజుల్లో జలాశయం నీటిని పూర్తిగా తాగునీటికి వినియోగించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ప్రజలకు అండగా ఉంటాం**

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎంఎల్ఏ గణబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని, ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, అన్నీ సానుకూలంగా ఉండేవరకు పునరావాస కేంద్రాల్లో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు

(మిగతా 2లో)

### ఈ నెల 'దినం'

అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం -సెప్టెంబర్,15



## (మొదటి పేజీ తరువాయిలు)

### ఇతర జిల్లాల ఉద్యోగు లతో విజయవాడలో ఇంటింటి సర్వే

కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులను విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యడానికి నియమిస్తున్నారని అధికారులు అంటున్నారు.

### రెండవ సారి హైదరాబాద్ కమీషనర్‌గా సీవీ ఆనంద్

కేసుపై ఒక్కసారి సమీక్ష నిర్వయిస్తామ న్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ పైన ఫోకస్ చేస్తామన్నారు.

రెండో సారి సీపీగా హత్యలు, అత్యాచారాలు , లా అండ్ ఆర్డర్‌పై కఠినంగా వ్యవహరిస్తామని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. 2021 డిసెంబర్ నుంచి 2023 అక్టోబర్ వరకూ హైదరాబాద్ సీపీగా పని చేశారు. తెలంగాణ కేడర్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2017లో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుగా పదోన్నతి ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లారు. అనంతరం 2021లో తిరిగి తెలంగాణకు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఆగస్టులో డీజీపీ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 ఎన్నికల సమయంలో ఆయనను సీపీ పదవి నుంచి తప్పించారు.

ప్రభుత్వం ఏరికోరి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఆనంద్‌కు ఏసీబీ డీజీగా బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం తిరిగి హైదరాబాద్ సీపీగా సీపీ ఆనంద్ నియమితులయ్యారు. తొలిసారిగా 2021లో హైదరాబాద్ సీపీగా నియమితులయ్యారు. ఆ ఏడాది డిసెంబర్ 25 నుంచి గతేడాది అక్టోబర్ 12 వరకు విధులు నిర్వర్తించారు. అయితే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆ మరుసటి రోజు బదిలీ అయ్యారు. నగర పరిధిలో కొంత కాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు..భవిష్యత్ లక్షాల కోసం ప్రభుత్వం ఏరి కోరి తొలి సారిగా డీజీపీ స్థాయి అధికారి ఆనంద్ ను తిరిగి సీపీగా నియమించింది.

### జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఏడాదికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్నది. అనంతరం తీర్పును వాయిదా వేసింది.

### గండ్లు పూడ్చిన చోట ఎత్తైన గట్లు : లోకేశ్

ప్రస్తుత కట్ట స్థాయికి పనులు పూర్తి అవుతాయి. ఎప్పటికప్పుడు బుడమేరు వద్ద జరుగుతున్న పనులను డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులతో లోకేశ్ సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క వరద బాధితులకు అందుతున్న సహాయం, నష్ట పరిహారం అంచనాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఇతర శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నష్ట పరిహార అంచనా పక్కాగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. మొత్తం 36 మంది ప్రజాప్రతినిధులను నష్టం అంచనా పర్యవేక్షణకు నియమించారు.

### జిల్లాలో వర్షాలు వరదలపై అధికారులతోహెూం మంత్రి సమీక్ష

నక్కపల్లి తహశీల్దారు ఆఫీస్ :- 7013156554 పాయకరావుపేట పట్టణంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటన.

పాయకరావుపేట తాండవ లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన హెూం మంత్రి వంగలపూడి అనిత పాండురంగస్వామి ఆలయం వెనుక ప్రాంతంలో మహిళలతో మాట్లాడి,సమస్యలు తెలుసుకున్న హెూం మంత్రి.వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణిలు,రోగులను సమీప పీహెచ్ లకు తరలించాలని అధికారులను ఆదేశించిన హెూం మంత్రికోట ఉరట్ల మండలంలో హెూం మంత్రి పర్యటనకోట ఉరట్ల మండలం ఇదేసమ్మ వాగు కోతకు గురైన సంఘటనపై పరిశీలించారు .

పందూరు వద్ద రాకపోకలు నిలిచిపోవడంతో తక్షణ చర్యలు చేపట్టమని అధికారులకు మంత్రి ఆదేశించారు.వరదల వల్ల నష్టపోయిన పరిస్థితులను అంచనా వేయమని తుఫానుపై ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండమని మంత్రి ఆదేశించారు.

జిల్లాలో జరిగిన వరద పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం

కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై కాన్పూర్ అదనపు పోలీసు కమిషనర్ హరీష్ చందర్ మాట్లాడారు.. "ప్రయాగ్‌రాజ్ నుండి భివానీకి వెళ్తున్న కాళింది ఎక్స్‌ప్రెస్ గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టిందని రైల్వే అధికారులు పోలీసులకు సమాచారం చేరవేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే సీనియర్ అధికారులు, ఫోరెన్సిక్స్ బృందం సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలంలో పోలీసులు, అధికారులు పాడైన సిలిండర్‌ను స్వాధీనం చేసుకునట్లు ఆయన తెలిపారు.

### విజయవాడ వరద బాధితులకు జీవీఎంసీ సిబ్బందిచే సరుకులు పంపిణీ

మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, సచివాలయ కార్యదర్శుల సహకారంతో వరద బాధితుల ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. శాసన సభ్యులు ఆయా ప్రాంతాలను పరిశీలించి బాధితులకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలను కల్పించాలని అధికారులను సూచించారని కమీషనరు తెలిపారు.

అనంతరం ఆయా ప్రాంతాలలో వాలిన, విరిగిన విద్యుత్ స్తంభాలను గుర్తించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా వాటిని పునరుద్ధరించే ఏర్పాట్లను చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

### విశాఖలో పరిస్థితి అదుపులోనే ఉంది

చెప్పారు.

**ఈత కోసం రిజర్వాయర్ కు వెళ్లొద్దు**

భారీవర్షాల కారణంగా మేఘాద్రి గెడ్డ జలాశయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ఇటువంటి పరిస్థితిల్లో ఈత కోసం రిజర్వాయర్ కు ఎవరూ వెళ్ళొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ పర్యటనలో గోపాలపట్నం తహసీల్దార్, రెవిన్యూ, నీటిపారుదల, పోలీస్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్రాపల్లి గ్రామస్తులకు పునరావాస ఏర్పాట్లు



**జి.కె. వీధి:** మండలంలోని చట్రాపల్లి గ్రామస్తులకు పురావాస ఏర్పాట్లు చేస్తున్నామని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. సోమవారం జి. కె. వీధి మండలంలో పర్యటించి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లు కల్వర్టులను పరిశీలించారు. చట్రాపల్లి గ్రామానికి వెళ్లాలని ప్రయత్నించిన పి. ఓకు రహదారి మార్గం లేదని అధికారులు చెప్పడంతో గ్రామస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. చిట్రాపల్లి గ్రామంలో 30 కుటుంబాలు 120 మంది జనాభా ఉన్నారని రెవెన్యూ అధికారులు పి. ఓ దృష్టికి తీసుకుని వచ్చారు. చట్రాపల్లి గ్రామస్తులను సప్పర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందరకి భోజన వసతి సదుపాయాలు కల్పించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వైద్య సేవలు అవసరమైన వారికి సప్పర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని సూచించారు. సంపంగి గొంది, లంకపాకలు గ్రామాల వరకు పర్యటించి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. జాతీయ రహదారి అధికారుల సహాయం తీసుకుని యుద్ధ

ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లంకపాకలు గ్రామం వద్ద కల్వర్టు దగ్గర బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారుతో మాట్లాడే రహదారుల మరమ్మతులకు సహకారం అందించాలని అన్నారు. రింతాడ గ్రామం వద్ద వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ డి. ఇ చాణక్యరావు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడి ఏ లో కంట్రోల్ రూం ఏర్పాటు

**పాడేరు:** బంగాళా ఖాతం ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తున్నందున సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మూడు షిప్టులలో సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఐటిడి ఏ పరిధిలో 11 మండలాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సమాచారం వెంటనే అందించాలని కోరారు. ప్రతీ రోజు ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు జె. మాధవి, జూనియర్ అసిస్టెంట్ 7780361430, ఎ.కామేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ 8500374633, సాయంత్రం 3.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు ఎల్. దేవా పాత్రుడు జూనియర్ అసిస్టెంట్ 94418 42177, బి. చైతన్య జూనియర్ అసిస్టెంట్ 9494781751, రాత్రి 8.00 గంటల నుండి మరుసటి రోజు 8.00 గంటల వరకు వై. రవి కిరణ్ కంప్యూటర్ ఆపరేటర్, ఎం. ఎ. జిలాని జూనియర్ అసిస్టెంటు 9492784678 ఫోను నంబర్లలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

**కాల్ సెంటర్ ఏర్పాటు**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 6.00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6.00 గంటల వరకు జె. తేజేశ్వరరావు, కె. మధు సూదన్ (8688 158907 ) అందుబాటులో ఉంటారని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు 08935 251 737, 6303921374 నంబర్లలో అందుబాటులో ఉంటారని చెప్పారు. అత్యవసర సేవలకు పైన పేర్కొన్న ఫోను నంబర్లకు ఫోను చేయాలని సూచించారు. ఎం హేమలత పరిపాలనాధికారి 9441919730, కన్యాకుమారి 8688158907 లను పర్యవేక్షణాధికారులుగా నియమించామని పి. ఓ పేర్కొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షాలకు నీటమునిగిన సంగివలస సర్వీస్ రోడ్





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం తో శనివారం ఆదివారం లలో కురిసిన భారీ వర్షాలకు భీమిలి, తగరపువలస, గ్రామీణ ప్రాంతాలలో పలు ప్రాంతాలు జలమయ్యాయి. వరి పంట నీటమునిగింది, సంగివలస సర్వీస్ రోడ్ పూర్తిగా నీటమునిగి ప్రజలు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

ఆదివారం ఉదయం కు జిల్లాలోనే అత్యధికం గా భీమిలి లో 87 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సంగివలసజాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్ నీట మునగడం తో పక్కనున్న సబ్బివాని పేట జల ప్రవాహం లో చిక్కుకొని రాకపోకలు లేక, ఆహారం, తాగు నీరు, ఇతర సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఇక తగరపువలస పరిధి ఆదర్శ నగర్, బంగ్లామెట్ట, భీమిలి కృష్ణా కోలనీ, జీవీఎంసీ మినీ స్టేడియం టి నగరపాలెం, మూలకుద్దు తదితర ప్రాంతాలు జలమయామయ్యాయి. ఇక బంగ్లామెట్ట, భీమిలి కృష్ణా కోలనీ కి ఆనుకొని ఉన్న కొండ చరయలు విరిగి మట్టి, రాళ్లు కిందకు జరుతుండం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాలు అయినా టి నగరపాలెం, మూలకుద్దు ప్రాంతాలు గోస్తనీ నది పరివాహక ప్రాంతాలకు ఆనుకొని ఉండడం తో ఏ క్షణం లో గోస్తనీ వరద నీరు ఊళ్లోకి వచ్చి ముంచేస్తుందేమో అని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**నీటమునిగిన వారిపంట :** భీమిలి మండలం తాటితూరు, టి నగరపాలెం, సింగనబంద, నారాయణ రాజు పేట వ్యవసాయ భూముల్లో గల వరి పంట నీట మునిగింది.

**వివిధ ప్రాంతాల్లో ఎంఎల్ఏ, అధికారులు పర్యటన:** భారీ వర్షాల వల్ల నీటమునిగిన సంగివలస సర్వీస్ రోడ్ ను, ఇతర ప్రాంతాలను భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన సర్వీస్ రోడ్ లో వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఉన్నవారిలో 2 వ డివిజన్ కార్పొ రేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఇతర అధికారులు, నాయకులు ఉన్నారు.

**గ్రామీణ ప్రాంతాలను సందర్శించిన తహసీల్దారు :** భీమిలి మండల తహసీల్దారు పి రామారావు ఆదివారం మూలకుద్దు, టి నగారపాలెం ప్రాంతాల్లో పర్యటించి వరద ప్రాంతాలను సందర్శించారు.

**కృష్ణా కోలనీ లో జోనల్ కమిషనర్ :** భీమిలి కృష్ణా కోలనీ ని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పర్యటించి కొండవాలు ప్రాంతంలో గల ఇళ్లను పరశీలించారు.

# భీమిలిలో భక్తి శ్రద్ధలతో గణేశ పూజలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం ప్రారంభమయిన వినాయక చవితి నవరాత్రి మహెూత్సవాల్లో భాగం గా 3 వ రోజుసోమవారం గణనాధుడు ప్రత్యేక పూజలు అందుకొన్నారు.. చిట్టివలస, కొత్తపేట, తగరపువలస, బ్యాంక్ కోలనీ, చిన్న బజారు, పెద్ద బజారు, అప్పికొండ వీధి, గ్రామీణ ప్రాంతాలలో సైతం నిర్వాహకులు గణేష్ చతుర్థి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకారణం గా వినాయక చవితి మందిరాలు, మండపాలు బోసిపోయాయి. అయితే సోమవారం వర్షాలకు తెరిపి ఈయడం తో వినాయక మందిరాలు, మండపాలు భక్తుల తాకిడితో కళకళ లాడాయి.ఈ సందర్భం గా భీమిలి అప్పికొండ వీధిలో భీమిలి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి.. కార్యక్రమం లో నిర్వాహకులు ఆర్ ప్రభాకర్ నాయుడు, బింగి హరికిరణ్ రెడ్డి, ప్రగడ చంటి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మంగళవారం 10 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. సప్తమి ఉ. 11.12 త. అష్టమి |
| నక్షత్రం | : విశాఖ ఉ. .06.04 వ. |
| వర్జ్యం | : రా. 10.24 ల 12.08 |

### ఏయూ రీసెర్చి స్కాలర్స్ హాస్టల్‌లో చవితిఉత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వకళాపరిషత్ పరిశోధకుల వసతి గృహంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ప్రతిష్ఠించి పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు అయిన సైన్స్ & టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవిఆర్ రాజు, ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గిరిజాశంకర్, లా కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీతామాణిక్యం, పరిశోధక వసతిగృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య మునిస్వామి, తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, మహిళా పరిశోధక గృహం వార్డెన్ డా. ఆశలత మరియు పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఆరిలోవలో వరద సహాయక చర్యలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖతూర్పు 13వ వార్డు, జైభీమ్ నగర్, మార్కెట్ షెడ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలును తుపాను,తో గత 3,రోజులుగా కురుస్తున్న వర్షాలు వారు ఇబ్బందులు పడుచున్నారని తెలిసికొని వెంటనే వారిని దగ్గర్లోనే ఉన్న తుపాన్ సహాయ కేంద్రానికి తరలించి వారికి మంచినీరు, భోజనం ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, అధికారులు ను, మరియు స్థానిక టీడీపీ నాయకులు ను ఆదేశించిరి వారి ఆదేశాలు మేరకు ఎమ్మార్వో, జోనల్ కమీషనర్ వచ్చి వచ్చి వారిని అన్న కేంటీన్ వద్ద ఉన్న సామాజిక భవనం లోకి తరలించి వారికీ మంచి నీరు, భోజనం ఏర్పాటు చేసిరి, వర్షాలు తగ్గేవరకు ఈ శిబిరం కొనసాగుతుంది అని చెప్పిరి, వారితో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు, పాత్రకొండ ధర్మారావు, గాడి సత్యం, పార్లమెంట్ ఎస్సి, సెల్ అధ్యక్షులు, బుడుమూరు గోవింద్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు క్లస్టర్ ఇంచార్జి, తురకపూడి బాలస్వామి, శ్రీనివాసరావు, అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

### భీమిలి పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ పరిశీలనలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరపోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదివారం రాత్రి భీమిలి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికం గా సందర్శించారు. ముందుగా ఆయన స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును పరశీలించారు. నమోదు చేస్తున్న పలుకేసులు, వాటి పరిష్కారంఏ విధం జరుగుతున్నది నిశితం గా పరశీలించారు. అనంతరం ఆయన స్టేషన్ ఆవరణను, మరుగుదొడ్లను శిధిలా వస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను పరశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బంది కి సూచించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం కు చర్యలు చెప్పడతానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కు 7995095799 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. పర్యాటక ప్రదేశాలు, శివారు ప్రాంతాలు, తీరప్రాంతాలలో దొంగ తనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ ,నేరాలనివారణ కు సి సి కెమెరాలు వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమం లో భీమిలి సిఐ బి సుధాకర్ ఎస్ ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు ప్రకారం ఇంట్లో తులసి చెట్టు ఎక్కడ ఉండాలంటే..



సృష్టిలో ప్రాణం ఉన్న ప్రతి ప్రాణికి వాస్తు చాలా అవసరం. మామూలుగా వచ్చే ఫలితాల కంటే వాస్తు ప్రకారం కచ్చితమైన దశ, దిశ తెలుసుకొని మనం నడుచుకుంటే అన్నీ శుభఫలితాలే వస్తుంటాయ. ఇంట్లో మొక్కలను పెంచుకునే వారు సింహద్వారానికి ఎదురుగా, కిటికీల ప్రక్కన చెట్లను పెంచకూడదు. ఇలా చేయటం వల్ల ఇంటి యజమానికి కీడు జరిగే ప్రమాదం వుంది. అన్ని రకాల పండ్ల చెట్లను పెంచాలనుకునేవారు ఇంటికి తూర్పు వైపున లేదా ఉత్తరం వైపున ఎక్కువగా ఖాళీ స్థలం వదిలి మిగతా దిక్కుల్లో ఈ చెట్లను పెంచాలి.

ఈశాన్య భాగంలో ఎటువంటి మొక్కలు పెంచకూడదు. తులసి, బిల్వం, జమ్మి, ఉసిరి, వేప, సరస్వతి మొక్క, బ్రహ్మకమలం, రుద్రాక్ష, మరువం, దవనం, పున్నాగ, కదంబం మొదలైన దేవతా మొక్కల్ని మనం ఇష్టం వచ్చిన దిశలో పెడితే అవి పెరగవు. ఎన్ని మొక్కలు నాటినా ఫలితం వుండదు. అదే వాస్తు ప్రకారం నాటితే అవి త్వరగా నాటుకొని ఏపుగా పెరగటం ప్రారంభిస్తాయ. వీటిని ఇంటికి ఆగ్నేయ దిశగా కాంపౌండ్ వాల్‌కి కనీసం ఐదు అడుగుల దూరంలో నాటాలి.

**తులసి మొక్క:** సాధారణంగా తులసి మొక్కలను భారతీయ గృహాలలో పవిత్రంగా భావిస్తారు. అందుకే ప్రతి ఇంటి ఆవరణలో తులసి మొక్కను ఉంచి పూజ చేస్తుంటారు. ఈ మొక్క మీ ఇంటిలో చెడు శక్తులను నియంత్రించడంతో పాటు అనేక వైద్య ప్రయోజనాలను అందిస్తుంది. తులసి మొక్కను మీ ఇంటికి ఉత్తర దిశలో లేదా తూర్పు దిశలో నాటాలి. అప్పుడు మీకు అదృష్టంతో పాటు సంపద కలుగుతుంది. తులసి మొక్క ఉండే ప్రాంతంలో సాయంత్రం చీకటి కాగానే తప్పనిసరిగా దీపం లేదా లైట్ ఉంచాలి. మీరు తులసి మొక్కను ఇంటి తోటలో లేదా పూజ గదిలో చిన్న కుండీలో ఏర్పాటు చేసుకోవచ్చు.

**మల్లె చెట్టు:** సాధారణంగా మల్లెపూలు ఇష్టపడని మగువలు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇంట్లో ఏ పూజ జరిగినా, ఏ వేడుక జరిగినా దేవుడి పటాలతో పాటు ఆడవారి జడలలో మల్లెపూలు ఉండటం తప్పనిసరి. మల్లెలు ఇచ్చే సువాసన చాలా మధురంగా ఉంటుంది. అందువల్ల మల్లె మొక్కలను ఇంట్లో పెంచుకోవడానికి చాలామంది ఆసక్తి చూపిస్తారు. ఈ మొక్కలను తూర్పు దిశలో సరైన సూర్యకాంతి లభించే ప్రదేశంలో నాటాలి. ఇంట్లో మల్లె మొక్కలను సరైన దిశలో ఉంచితే మనసుకు ఎంతో ప్రశాంతత లభించడమే కాకుండా మనలోని ఒత్తిడి మటుమాయం అవుతుందని వాస్తు నిపుణులు చెప్తున్నారు.

**లిల్లీ చెట్టు:** గాలిని శుద్ధి చేయడానికి లిల్లీ మొక్కలు ప్రసిద్ధి. అందుకే లిల్లీలను చాలామంది ఇండోర్ ప్లాంట్‌గా వాడుతుంటారు. ఎందుకంటే ఈ మొక్కలు పెరిగేందుకు తక్కువ సూర్యకాంతి, తక్కువ నిర్వహణ అవసరమవుతుంది. లిల్లీ చెట్లను ఇంట్లో పెంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది. వీటిని వాస్తు ప్రకారం లివింగ్ లేదా బెడ్ రూంలలో పెట్టుకుని పెంచుకోవచ్చు. అయితే పింక్ లిల్లీలను కాకుండా వైట్ లిల్లీలను ఇచ్చే మొక్కలను మాత్రమే ఇంట్లో పెట్టుకోవాలని గుర్తుపెట్టుకోండి.

**ద్రాక్ష మొక్కలు లేదా మనీప్లాంట్లు:** మనలో చాలామంది ఇంటి ప్రవేశ ద్వారం వద్ద అల్లుకునే లక్షణం కలిగి ఉండే ద్రాక్ష మొక్కలు లేదా మనీ ప్లాంట్లను పెడుతుంటారు. వాస్తు ప్రకారం మనీ ప్లాంట్లు పెంచాలంటే అవి పాకడానికి అనువుగా ఉండే చెక్క కర్రలు లేదా తీగలు ఏర్పాటు చేయాలి. ఇంటి ప్రవేశ ద్వారం వద్ద అవి ఏర్పాటు చేయలేం కాబట్టి మనీప్లాంట్లను ఇంటి బాల్కనీలు లేదా గార్డెన్‌లలో ఏర్పాటు చేసుకోవాలి. ఈ చెట్లు పైకి పెరిగేలా చూసుకోవాలి. అంతేకాకుండా ఈ చెట్లు సపోర్ట్ కోసం వేరే మొక్కలలో అల్లుకోకుండా ఏర్పాటు చేయడం గుర్తుపెట్టుకోవాలి.

**బొన్సాయ్ మొక్కలు:** బొన్సాయ్ మొక్కలు చాలా ఆకర్షణగా కనిపిస్తాయి. కానీ వాస్తు ప్రకారం ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోవడం మంచిది కాదు. ప్రకృతికి వ్యతిరేకంగా ఏం చేసినా అది మనకు మంచిది కాదని వాస్తు నిపుణులు భావిస్తున్నారు. పెద్ద చెట్ల వేర్లు, కొమ్మలు ఇంట్లో పెరగడం మంచిది కాదు. అందువల్ల మీ ఇల్లు లేదా కార్యాలయాల్లో బొన్సాయ్ మొక్కలను పెంచుకోవడం ద్వారా మీరు ప్రతికూల శక్తులను పొందే అవకాశం ఉంటుంది.

**కొబ్బరి, అరటి, బాదం, తమలపాకు చెట్లను ఎక్కడ నాటుకోవాలి?** ఈశాన్యం భాగం ఈక బరువును కూడా మోయకూడదు అని నిపుణులు చెప్తుంటారు. అంటే అంత తక్కువ బరువు కూడా ఆ దిశలో ఉంచకూడదని అర్థం. అరటి చెట్లను దక్షిణ దిశలోనే వేసుకోవాలి. కొబ్బరిచెట్టు నైరుతీ దిశలో పెంచాలి. వీలుకాకపోతే ఆగ్నేయం, వాయవ్యంలో పెంచటం ఇబ్బందికరం కాదు. బాదం చెట్టును ఇంటి ఎదురుగా పెంచకూడదు. తమలపాకుల మొక్కను ఇంట్లో పెంచటం లక్ష్మీ ప్రదం. దక్షిణ దిశ ఈ మొక్కకు శుభం.

**పూల మొక్కలు ఎక్కడ ఉంచుకోవాలి?** పూలకోసం పూల మొక్కలను కుండీల్లో పెంచుకునేవారు ఆ కుండీలను ఇంటికి దక్షిణంలో, పడమర, నైరుతి, ఆగ్నేయం, వాయవ్యంలో వుంచవచ్చు. తూర్పు, ఉత్తరం, ఈశాన్యాలలో కుండీలను ఉంచరాదు. తులసి మొక్కను పెంచే కుండీని పూల మొక్కల కుండీల్లో కలిపి పెంచరాదు. పాలు కారే చెట్లు, ముళ్ల చెట్లు, గోరింట, జువ్వి, చింత, మర్రి, కుంకుడు, మునగ, నేరేడు, రేగు, జీడి మామిడి, పోక, అవిశ మొదలైన రకరకాల చెట్లని ఇంటికి కనీసం యాభై అడుగుల దూరంలో సపరేట్ కాంపౌండ్ వాల్ కట్టి ఆ ప్రదేశంలోనే వీటిని పెంచాలి. అంటే ఇంటి వాస్తుకి ఈ మొక్కలు పెంచే ప్రదేశం వాస్తుకి సంబంధం లేకుండా ఉండాలి. అందులోకి వెళ్లే గేటు కూడా ప్రత్యేకంగా వుండాలి. ఇలా చేయటం వల్ల ఇంట్లో నివసించేవారికి మేలు జరుగుతుంది.

**కూరగాయల మొక్కల కోసం..** కూరగాయల మొక్కలను ఈశాన్య దిశలో కాకుండా ఇంటి ఆవరణలో ఎక్కడైనా పెంచుకోవచ్చు. ఇంటి ఆవ రణలో తూర్పు దిశలో రావిచెట్టు, పడమరలో మర్రి చెట్టు, ఉత్తరంలో మేడి చెట్టు, దక్షిణంలో జువ్విచెట్టును పెంచరాదు. నైరుతి దిశలో రేగుచెట్టు, దానిమ్మ, సీతాఫలం వుండకూడదు. వాయవ్యంలో ఉసిరి, దేవదారు, మోదుగ, అశోక చెట్లు వుండకూడదు. ఈశాన్యంలో అశోక, జమ్మి, పొగడ, సంపంగి, మల్లె, పిప్పలి వుండకూడదు. పడమర పనస, దక్షిణాన పోకచెట్టు, కొబ్బరి చెట్టు పెంచరాదు. మోదుగ, సంపెంగ, మద్ది, గానుగ తదితర మొక్కలను ఇంటి ప్రహరీగోడ లోపల పెంచకూడదు.

# జొన్న రొట్టె నిజంగా ఆరోగ్యానికి మంచిదా..



జొన్న రొట్టెలతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వారు చెప్తున్నారు. మన ఇండియాలో జొన్నలను ఒక్కో చోట ఒక్కోలా పిలుస్తారు. కొన్ని చోట్ల జొవార్ అంటే, ఇంకొన్ని చోట్ల సార్గమ్ అంటారు. ఇంకొందరు అయితే జొన్నలను కొత్త రకం క్వినోవా అని పిలుస్తున్నారు. గతంలో జొన్న రొట్టెలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే తినేవారు. ఈ మధ్య కాలంలో జొన్నరొట్టెల వాడకం బాగా పెరిగింది. ఇంతకుముందు చపాతీ మాత్రమే తినేవాళ్లలో చాలా మంది ఇప్పుడు జొన్న రొట్టెలు తినడానికి ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం. ఎముక పుష్టి కూడా ఉంటుంది. జొన్న రొట్టెలు, జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెప్తున్నారు.

**జొన్నరొట్టెలతో ఆరోగ్య ప్రయోజనాలు:** ఇందులో గ్లూటెన్ ఉండదు. ఫైబర్ అధికంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 ఉండడం వల్ల ఎముకలు బలపడతాయి. బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది. జీవక్రియను పెంచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. శక్తిని అందిస్తుంది. రక్త ప్రసరణ పనితీరును మెరుగుపరుస్తుంది. నిజానికి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా, మంచి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.అలా కాకుండా అవసరానికి మించి చెడు కొలెస్ట్రాల్ పెరిగితే. వెంటనే గుండె జబ్బులు దాడి చేస్తాయి.అయితే జొన్న రొట్టెలను తీసుకోవడం వల్ల.వాటిలో ఉండే ఫైబర్ అదనంగా పెరిగిన బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను కరిగించేస్తుంది. అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెపోటు, ఇతర గుండె సంబంధిత జబ్బులు రాకుండా ఉంటాయి.ఇక ఈ జొన్న రొట్టెలను రోజుకు రెండు చప్పున ప్రతి రోజు తీసుకున్నా.. ఎలాంటి సమస్య ఉండదు. ఇవి ఫాస్ట్‌గా డైజెస్ట్ అవ్వడంతో పాటు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అంతేకాకుండా అధిక బరువును అదుపులోకి తెస్తాయి.

**జొన్న రొట్టెలు తయారుచేసే విధానం:** జొన్నలతో సులభంగా అయ్యే వంట జొన్నరొట్టెలు. జొన్న రొట్టెల తయారీకి కావాల్సిన పదార్థాలు రెండు కప్పుల జొన్న పిండి, సరిపడా నీళ్లు. తయారీ ఎలా ఉంటే... జొన్న పిండి బౌల్‌లోకి తీసుకున్నాక... కొద్ది కొద్దిగా నీళ్లు పోసుకుంటే ముద్ద చేసుకోవాలి. చపాతీ ముద్దలా కలిపి, వాటిని బాల్స్‌గా చేసుకోవాలి. ఆ బాల్స్‌ను కాటన్ క్లాత్‌పై పెట్టి, రోటీ తరహాలో పలుచగా అయ్యేలా చేత్తో నొక్కాలి. మరీ పలుచగా, మరీ దలసరిగా కాకుండా చూసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌ను వెలిగించుకొని... రోటీ పెనంపై వేసి కాల్చుకోవాలి. మీకు నచ్చిన కూర, చట్నీతో ఈ రొట్టెలను తినేయొచ్చు.

# చింతచిగురును ఉడికించిన నీటితో పుక్కిలిస్తే...



చింత చిగురును ఆహారంలో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్‌గా పని చేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చింతచిగురు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఈ చిగురును ఉడికించిన నీటితో పుక్కిలిస్తే గొంతునొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమటరీ గుణాలు చింత చిగురులో ఉండటమే ఇందుకు కారణం. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలిగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది. ఈ చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠపరుస్తాయి. తరచూ చింత చిగురును తింటే ఎముకలు ధృడత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్‌తో బాధపడేవారు చింత చిగురును తమ ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గుండె జబ్బులను చింత చిగురు దరిచేరనీయదు. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి అవసరమైన పోషకాలను అందించడమే గాక, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింత చిగురును పేస్ట్‌లా చేసి కీళ్ళపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

# ఇంట్లోనే జుట్టుని స్ట్రైయిటనింగ్ చేసుకోండిలా..

షాంపూ చేసిన తర్వాత మీ జుట్టు చిక్కుచిక్కుగా తయారవుతుంది. చూసే వారికి ఎలానో అనిపిస్తుంటుంది. అందుకోసమే చాలా మంది హెయిర్ స్ట్రెయిటనర్లను ఉపయోగిస్తారు. మార్కెట్లో పలు రకాల కంపెనీల హెయిర్ స్ట్రెయిట్నర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ ఎలక్ట్రిక్ హెయిర్ స్ట్రెయిట్నర్లతో మీ జుట్టును స్ట్రెయిట్ చేసుకోవడం వల్ల జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. అందుకోసమే చాలా మంది ఎలక్ట్రిక్ హెయిర్ స్ట్రెయిట్నర్లను వాడేందుకు జంకుతారు. కొంత మంది భయాన్ని వదిలి వాడినా కూడా అనేక రకాల జుట్టు సమస్యలతో బాధపడతారు.

కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ హెయిర్ డ్రయ్యర్ లేకుండా స్రెయిట్ చేసుకునే విధానం అందుబాటులోకి వచ్చింది. దీంతో అనేక మంది ఈ విధానాన్ని అవలంభిస్తున్నారు. ఈ విధానం చాలా ఈజీగా ఉంటుంది. అలాగే ఎటువంటి సైడ్ ఎఫెక్టులు కూడా ఉండవు. కావున ఎక్కువ మంది ఈ విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సింపుల్ విధానం గురించి ఒక సారి తెలుసుకుంటే..

స్ట్రెయిట్ హెయిర్ అనేది చూసేందుకు స్టైలిష్గా కనిపిస్తుంది. కాబట్టి అనేక మంది స్ట్రెయిట్ హెయిర్ కోసం ఆరాటపడుతారు. కానీ ఇలా స్ట్రెయిట్ హెయిర్ కోసం చూసేవారు చాలా సమస్యలను ఫేస్ చేయవలసి వస్తుంది. ఎలక్ట్రిక్ హెయిర్ డ్రయర్ లను వాడడం చాలా మంది పూర్తిగా తగ్గించేశారు. స్ట్రెయిట్ హెయిర్ అనేది మీకు చాలా అందాన్నిస్తుంది. మన జుట్టులో కూడా చాలా రకాలు ఉంటాయి. కొంత మంది వెంట్రుకలు ఏం చేయకుండానే స్ట్రెయిట్గా ఉంటాయి. కొంత మంది వెంట్రుకలు మాత్రం రింగులు, రింగులుగా ఉండి తరుచూ చిక్కులు పడుతాయి. ఇలాంటి వారు తమ జుట్టును స్ట్రెయిట్ చేయించుకోవడం చాలా అవసరం. ఇలా చేయించుకోవడం వలన జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. హెయిర్ స్ట్రెయిట్ చేయించుకోవడానికి సహజ పద్ధతులను వాడడం వలన ఉత్తమ ఫలితాలు వస్తాయి. ఈ సహజ పద్ధతుల వలన ఎటువంటి జుట్టు సమస్యలు రాకుండా ఉంటాయి. సహజ పద్ధతులను ఉపయోగించడం వలన జుట్టు స్ట్రెయిట్ కావడానికి కొంత ఎక్కువ సమయం పట్టవచ్చు. కానీ జుట్టును స్ట్రెయిట్ చేయించుకున్నాక మీ జుట్టులో వస్తున్న మార్పులను చూసి మీరే నమ్మలేకుండా ఉంటారు. ఈ విధానాన్ని ఉపయోగించడం వలన మీరు ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుంటుంది.

**ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానాలు:** కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్ ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకోవడం. హెయిర్ స్ట్రెయిట్‌నింగ్ కోసం హాట్ ఆయిల్ ట్రీట్ మెంట్ను వాడడం. మిల్క్ స్ప్రే విధానం. కోడిగుడ్లు మరియు ఆలివ్ ఆయిల్ ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం. పాలు మరియు



తేనెను ఉపయోగించి.. రైస్ ఫ్లోర్ మరియు ఎగ్ మాస్క్ ను ఉపయోగించి.. బనానా మరియు పపాయా (పొప్పడి పండు) ఉపయోగించి హెయిర్ స్ట్రెయిట్ చేసుకునే విధానం..

అలోవేరా ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం.. బనానా, పెరుగు, మరియు ఆలివ్ ఆయిల్ ను ఉపయోగించి జుట్టును స్ట్రెయిట్ చేసుకునే విధానం. ఆపిల్ సైడర్ మరియు వెనెగర్ను ఉపయోగించి.. పైన పేర్కొన్న సింపుల్ మెథడ్స్ ను ఉపయోగించుకుని మనం ఇంట్లోనే ఉండి మన జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుంటుంది. కానీ ఈ పద్ధతులను ఉపయోగించే ముందు మనం పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్ ఉపయోగించి.. కోకోనట్ మరియు లెమన్ జ్యూస్ను ఉపయోగించి ఇంట్లోనే ఉంటూ హెయిర్ ఎలా స్ట్రెయిట్ చేసుకోవచ్చో మనం డీటెయిల్డ్గా తెలుసుకుందాం. ఇందుకోసం కావాల్సినవి.

కప్ కోకోనట్ మిల్క్. ఒక టేబుల్ స్పూన్ లెమన్ జ్యూస్ ప్రిపరేషన్ టైమ్..

ఇలా కోకోనట్ మిల్క్ మరియు లెమన్ జ్యూస్ను కలిపి తయారు చేసిన మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసుకోవాలా? ఎంత సేపు ఉంచుకోవాలి? అనే సందేహాలు ప్రతి ఒక్కరిలో కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసే ముందు బాగా కలిపి తర్వాత దానిని రాత్రంతా రిఫ్రిజిరేటర్లో అలాగే ఉంచి తెల్లారిన తర్వాత మన జుట్టుకు అప్లై చేసుకుని ఒక 30 నిమిషాల తర్వాత హెడ్ బాత్ చేయాలి. అప్పుడు మీ జుట్టులో వచ్చిన మార్పులను చూసి మీరే ఆశ్చర్యపోవడం ఖాయం.

**ఎంతసేపు కలిపి ఉంచాలి.**

కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్లను కలిపి పై మిశ్రమాన్ని ఎంత సేపు ఉంచాలి? అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. పై రెండు పదార్థాలను కలిపిన మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిడ్జ్లో ఉంచాలి. తెల్లవారిన తర్వాత జుట్టుకు అప్లై చేసుకోవాలి.

**ఎలా చేయాలంటే..** కోకోనట్ పాలు మరియు లెమన్ జ్యూస్లను బాగా కలిపి ఆ మిశ్రమాన్ని బాగా మిక్స్ చేయాలి. ఇలా చేయడం వలన ఆ రెండు పదార్థాలు తొందరగా ఒకదానితో మరొకటి కలిసి పోతాయి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిడ్జ్ లో ఉంచాలి.

ఉదయం పూట ఈ మిశ్రమాన్ని ఫ్రిడ్జ్ లో నుంచి బయటకు తీసి మీ హెయిర్ కు కుదుళ్ల నుంచి అప్లై చేయాలి. జుట్టు చివరలకు కూడా ఈ మిశ్రమం చేరేలా చూసుకోవాలి.

అలా అప్లై చేసిన తర్వాత మీ జుట్టును ఒక 30 నిముషాల పాటు ఫ్రీగా వదిలేయాలి. 30 నిమిషాల తర్వాత మీరు మీ హెయిర్ ను షాంపూతో వాష్ చేయాలి. ఇందుకోసం చల్లటి నీటిని మరియు ఎటువంటి సల్ఫేట్ మిశ్రమం లేని షాంపూను వాడాలి.

**ఎన్ని రోజులకోసారి?** జుట్టుకు కొబ్బరి పాలు మరియు నిమ్మరసాన్ని అప్లై చేసుకోవడం వలన జుట్టు స్ట్రెయిట్ అవుతుందని చెప్పారు. ఆ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకుని ఎలా వాడాలో కూడా వివరించారు. కానీ ఎన్ని రోజులకోసారి ఇలా కొబ్బరి పాలు, లెమన్ జ్యూస్ల మిశ్రమం తయారు చేసి వాడాలనే విషయం గురించి ఏం చెప్పలేదని చాలా మంది ఆలోచిస్తుంటారు. అలా ఆలోచించే వారి కోసమే ఈ మిశ్రమాన్ని ఎన్ని రోజులకోసారి వాడాలనే విషయం గురించి నిపుణుల సలహాను తీసుకున్నాం. ఈ ప్రాసెస్ను వారానికి ఒక సారి చేసుకుని మీ జుట్టుకు అప్లై చేసుకోవడం వలన స్ట్రెయిట్గా తయారయి చాలా బ్యూటీఫుల్ లుక్ వస్తుంది.

**ఇది ఎలా పని చేస్తుందంటే..** లెమన్ జ్యూస్ మరియు కోకోనట్ పాల మిశ్రమాన్ని కలిపి జుట్టుకు అప్లై చేయడం వలన మీ జుట్టు స్ట్రెయిట్గా మారుతుందని తెలుసుకున్నాం కదా. అసలు జుట్టు ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మంది సందేహిస్తుంటారు. ఈ మిశ్రమంలో ఉండే లెమన్ జ్యూస్ అనేది మీ జుట్టును స్ట్రెయిట్ చేయడంలో సహాయపడుతుంది. ఇంకా లెమన్ జ్యూస్కు కోకోనట్ మిల్క్ ను కూడా కలిపాం కాబట్టి ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇలా చేయడం వలన మీ జుట్టుకు %జ% విటమిన్ అందుతుంది. ఈ విధానం వలన మీ జుట్టు చాలా సిల్కీ మరియు స్ట్రెయిట్గా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇలా తరుచూ చేస్తుండడం వలన మీరు మీ జుట్టులో వస్తున్న మార్పులను ఈజీగా గమనిస్తారు. మొదటి సారి ఈ పద్ధతి ద్వారా జుట్టును స్ట్రెయిట్నింగ్ చేసుకున్న దానికంటే తర్వాత సార్లు చేసినపుడు చాలా స్మూత్ గా తయారవుతుంది.

**హాట్ ఆయిల్ ట్రీట్మెంట్ విధానం..** కోకోనట్ మిల్క్ మరియు లెమన్ జ్యూస్ల మిశ్రమం ఉపయోగించి జుట్టును ఎలా సింపుల్ గా స్ట్రెయిట్ చేసుకోవచ్చో అనే విషయం గురించి తెలుసుకున్నాం. ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు హాట్ ఆయిల్ ట్రీట్ మెంట్ అనే మరో పద్ధతి కూడా అందుబాటులో ఉంది. ఆ పద్ధతి గురించి తెలుసుకుంటే..

**ఏం కావాలంటే..**

ఒక టేబుల్ స్పూన్ క్యాస్టర్ ఆయిల్, ఒక టేబుల్ స్పూన్ కోకోనట్ ఆయిల్, జుట్టుకు అప్లై చేసి ఎంత టైం ఉంచాలి..

రెండు నిముషాలు ప్రాసెసింగ్ టైమ్. . 45 నిముషాలు

పైన పేర్కొన్న విధంగా కోకోనట్ ఆయిల్, క్యాస్టర్ ఆయిల్ లను కలిపి వాటిని బాగా కలిసేలా చేయాలా. అనంతరం ఈ రెండు రకాల నూనెలు కొద్దిగా వెచ్చగా అయ్యే వరకు వాటిని స్టవ్ మీద ఉంచి వేడిచేయాలి.

ఈ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించండి. మీరు మీ జుట్టుకు మొత్తం ఆ నూనెను రాసిన తర్వాత.. ఓ 15 నిముషాల పాటు మీ తలను మసాజ్ చేయండి. అటు తర్వాత ఆ మిశ్రమాన్ని రాసిన మీ హెయిర్ను మరో 30 నిముషాల పాటు అలాగే వదిలేయాలి. అటు తర్వాత మీ తలను చల్లని నీటితో షాంపూ చేయాలి. షాంపూలో సల్ఫేట్ లేకుండా చూసుకోవాలి.

**ఎన్ని రోజులకోసారి? వారానికి రెండు సార్లు ఇది ఎలా పనిచేస్తుందంటే..**

కొబ్బరి నూనె మరియు క్యాస్టర్ ఆయిల్స్ మిశ్రమాన్ని మన హెయిర్ కు పట్టించడం వలన మన హెయిర్ ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మందిలో సందేహం కలుగుతుంది. కానీ క్యాస్టర్ ఆయిల్ అనేది జుట్టు కుదుళ్ల వరకు వెళ్లి డ్యామేజ్ అయిన జుట్టును రిపేర్ చేస్తుంది. ఇలా చేయడం వలన మీ హెయిర్ ను ముడి వేసుకోకుండా లీవ్ చేసినా కానీ చిక్కులు పడవు. మరియు మీ హెయిర్ చాలా హైడ్రేట్ గా ఉన్న ఫీలింగ్ మీకు కలుగుతుంది. ఈ విధంగా చేయడం వలన మీ జుట్టు చాలా స్మూత్ గా తయారవుతుంది. అంతే కాకుండా మునుపటి కన్నా చాలా షైన్గా కనిపిస్తుంది.

**మిల్క్ స్ప్రే విధానం..** ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్గా అందంగా చేసుకునేందుకు మిల్క్ స్ప్రే విధానం కూడా అందుబాటులో ఉంది. ఈ విధానంలో ఏం చేస్తారంటే..

ఏం కావాలంటే.. కప్ మిల్క్. స్ప్రే బాటిల్. ప్రిపరేషన్ టైమ్. 2 నిమిషాలు.. ప్రాసెసింగ్ టైమ్.. 30 నిముషాలు

**తయారు చేసే పద్ధతి..** ముందుగా తీసుకున్న పాలను స్ప్రే బాటిల్లో పోయాలి. ఇలా స్ప్రే బాటిల్లో పోసిన పాలను మీ జుట్టు మొత్తం తడిచే వరకు స్ప్రే చేయాలి. ఇలా స్ప్రే చేసిన తర్వాత 30 నిముషాల పాటు అలాగే వదిలేయాలి. అటు తర్వాత చల్లని నీటితో జుట్టును శుభ్రంగా కడుక్కోవాలి.

**ఎన్ని రోజులకోసారి?** వారానికి 1-2 సార్లు. మీ సమయాన్ని బట్టి ఈ విధానంలో మన జుట్టును ఆరోగ్యకరంగా ఉంచుకునేందుకు వీలుంటుంది. ఎక్కువ బిజీగా ఉన్న వారు వారానికి ఒక రోజు మాత్రమే పాలతో స్ప్రే చేసి జుట్టును శుభ్రం చేసుకుంటారు. కానీ తక్కువ బిజీగా ఉండి టైమ్ ఉన్న వాళ్లు ఈ విధానం ద్వారా జుట్టును వారానికి రెండు సార్లు కూడా శుభ్రం చేసుకోవచ్చు.

**ఇది ఎలా పని చేస్తుందంటే..** జుట్టు మీద పాలను స్ప్రే చేసి అరగంట తర్వాత కడుక్కోవడం వలన జుట్టు ఎలా స్ట్రెయిట్ అవుతుందని చాలా మంది ప్రశ్నలు వేస్తారు. కానీ ఈ విధానం వలన జుట్టు స్ట్రెయిట్ అవడంతో పాటు స్మూత్గా కూడా తయారవుతుంది. పాలల్లో ఉండే ప్రొటీన్ల వలన మన జుట్టుకు అనేక పోషకాలు అందుతాయి. వీటన్నింటి వలన మీ జుట్టు మీరు లీవ్ చేసినా సరే చిక్కుముడులు పడకుండా స్ట్రెయిట్గా ఉంటుంది. అంతే కాకుండా మీ జుట్టు కూడా చాలా స్మూత్గా కనిపిస్తుంది.పైన పేర్కొన్న మూడు విధానాలు మాత్రమే కాకుండా ఇంకా చాలా రకాల విధానాల ద్వారా జుట్టును ఇంట్లోనే ఉండి స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుపడుతుంది. ఈ సింపుల్ పద్ధతులను ఉపయోగించి ఇంట్లోనే ఉండి జుట్టును స్ట్రెయిట్ చేసుకునేందుకు వీలుపడుతుంది.

## విజయవాడ ముంపు ప్రాంతాలలో వాలంటీర్ సేవలు అభినందనీయం

గ్రేటర్ విశాఖ వాలంటీర్ షేక్ బాషా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఆదేశాల మేరకు వాలంటీర్లు విజయవాడలో వరద బాధితులకు చేసిన సేవలు అభినందనీయం అని వాలంటీర్లు ప్రజాసేవకులని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులని, నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేసే వాలంటీర్లను ప్రభుత్వం ఈ వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని. రాజీనామా చేసిన వాలంటీర్లను కూడా విధుల్లోకి తీసుకోవాలని విజయవాడలో వాలంటీర్లు జలమయమైన శివారు ప్రాంతాలకు వెళ్లి వారికి ఆహార పదార్థాలు అందించిన వాలంటీర్ల సేవలు హర్షించదగ్గ విషయం. విజయవాడ ముంపు ప్రాంతాలలో మరిన్ని సేవలు అందించి వారికి భరోసాగా నిలుస్తారని ఆకాంక్షిస్తున్నారని గ్రేటర్ విశాఖ 44 వార్డ్ వాలంటీర్ షేక్ భాషా అన్నారు.

## సత్యనారాయణపురం,మూల పేట గ్రామం లో తహసీల్దార్ శ్రీరామ్మూర్తి పర్యటన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలం లోని సత్యనారాయణపురం పంచాయితీ దొంగ గెడ్డ నుపరిశీలించి,మూల పేట గ్రామం లో శారదా నది ఒడ్డును మండల తహసీల్దార్ యలమంచిలి శ్రీరామ్మూర్తి పర్యటన చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైవాడ జలాశయం నీటి మట్టం 111.00 మీ కు సమీపములో వున్నది, ప్రస్తుతం జలాశయం లోనకి వచ్చి చేరే నీటి ప్రవాహం సుమారు 2000 క్యూసెక్కులు గా వున్నది ఒకవేళ నీటి మట్టం 113.00 మీ చేరువలోకి వస్తే స్పిల్ వే గేట్స్ తెరచి నది లోకి నీటిని విడిచిపెట్టడం జరుగును అందుకని నదీ పరివాహక ప్రాంతం అనకాపల్లి, కశింకోట, మునగపాక, యలమంచిలి, రాంబిల్లి, మొదలగు మండలాల ప్రజలు అప్రమత్తంగా వుండగలరని తెలిపారు. సంబంధించి పంచాయితీ , రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రజలని అప్రమత్తం,, గ్రామాల్లో దండోరా వెయ్యించటం, నదీ ప్రవాహం లోనికి ఎవ్వరినీ దిగరాధని, అప్రమత్తం చేయగలరని కోరారు ఆయన వెంట ఆర్ ఐ, రమేష్,గ్రామ విఆర్వోలు శ్రీను, మూర్తి, గ్రామస్తులు కోన లక్ష్మణ బి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహ తయారీ పోటీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల నందు డైట్ అండ్ కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యం లో విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహ తయారీ పోటీ నిర్వహించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలలో వాడే ప్రమాద కరమైన రసాయనాల ద్వారా కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వివిధ విద్యార్థుల సృజనాత్మకతను మెచ్చుకున్నారు. ప్రిన్సిపల్ విద్యార్థుల ప్రతిభ నుప్రశంసిస్తూ వారు వాడిన సామాగ్రి గురుంచి అడిగి తెలుసుకున్నారు. విజేతలుగా ఎంపిక అయినా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, డైట్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్ కన్వీనర్ షబీనా, వివిధ విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడవాడలా గణపయ్య పూజలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలంలో వాడవాడల శ్రీ బొజ్జ గణపయ్య పూజలు ఘనంగా నిర్వహించారు. పరవాడ వినాయక ఆలయంలో మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు దంపతులు చే పురహితులు పూజలు జరిపించి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ జగదీష్, చుక్క రవి, పోతల అప్పలనాయుడు, కసిరెడ్డి అప్పలరాజు, రొంగలి అప్పలనాయుడు, ద్వారపూడి శ్రీనివాస్, గండి సన్యాసిరావు, తేలు రమణాజీ, గండి శ్రీనివాసరావు, గండి చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు నర్సులు అందరినీ రెగ్యులర్ చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని వివిధ అస్పత్రులలో పని చేస్తున్న కాంట్రాక్టు నర్స్ లు అందరినీ రెగ్యులర్ చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. తమ హక్కుల సాధన కోసం.. కేజీహెచ్ క్లాక్ టవర్ వద్ద కాంట్రాక్ట్ నర్సులు సోమవారం చేపడుతున్న నిరసనకు తెలుగు శక్తి సంఫీుభావం ప్రకటించింది. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 115 ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జీవో నెంబర్ 115 రద్దు అయితేనే కాంట్రాక్టు నర్సులకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ఆరోగ్యపదాయని కే జి హెచ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు ( మేల్ /ఫీమేల్ ) కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీజీ చేసినవారు, పీహెచ్డీ చేసినవారు.. కోవిడ్ కు ముందు నుంచి కూడా తమ అమూల్య మైన సేవలను అందిస్తున్నారు అన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎం పి హెచ్ డబ్ల్యూ పేరుతో నామమాత్రపు శిక్షణ ఇచ్చారన్నారు. వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్ లో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ చేసిన వారితో సమానంగా నాణ్యమైన వైద్య సేవలను ఏఎన్ఎంలు అందించలేరని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయినప్పటికీ తాజాగా కూటమి ప్రభుత్వం.. వైసిపి హయాంలో శిక్షణ పొందిన 2,112 మంది సచివాలయ ఏఎన్ఎం లకు రాష్ట్రంలోని వివిధ అస్పత్రులలో స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వర్తించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వీరికి జీతంతో పాటు ప్రతి నెల 5000 రూపాయల ప్రోత్సాహం కూడా ప్రభుత్వం అందించబోతుందన్నారు. అన్ని విధాలుగా శిక్షణ పొంది.. ప్రపంచాన్ని గడగడ లాడించిన కోవిడ్ సమయంలో కూడా కుటుంబాలను సైతం పక్కనపెట్టి తమ అమూల్యమైన సేవలను అందించిన.. కాంట్రాక్ట్ నర్సులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఏఎన్ఎంలకు నర్సులుగా అందలం ఎక్కించడం ఏంటని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమీక్షించుకోవాలన్నారు. ఏది ఏమైనప్పటికీ కాంట్రాక్టు నర్సులకు.. స్టాఫ్ నర్స్ లుగా ఉద్యోగ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. స్టాఫ్ నర్స్ లకు న్యాయం చేసే వరకు తెలుగు శక్తి పోరాటం కొనసాగిస్తుందని బి.వి.రామ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

**సూర్య కళకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి**

కోవిడ్ సమయంలో ఒక చిన్నారిని కాపాడటం కోసం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ సూర్య కళ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడి తనకళ్ళు పోగొట్టుకొని, కానీ గత ప్రభుత్వం ఎటువంటి ఎక్స్గ్రేషియా ప్రకటించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ సూర్య కళకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో జి.శాంతమ్మ, బి.శాంతి కుమారి, డాక్టర్ పప్పూర్ నికుంజ్, వి.వెనిలా, ఎస్.వరలక్ష్మి, ఎన్.శోభారాణి, అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు మరియు నర్సింగ్ స్టూడెంట్లు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని,వేతనాలు సకాలంలో ఇవ్వాలని, విఆర్ఎస్ పథకం వెనక్కు తీసుకోవాలని స్టీల్ ఎగ్జిక్యూటివ్ స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కు, ఉద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులపై ద్వారకానగర్ పౌర గ్రంథాలయం ప్రాంగణంలో విశాఖ ఉక్కు అధికారుల సంఘం, విశాఖ ఉక్కు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం, విశాఖ ఉక్కు ఓబిసి ఉద్యోగుల సంఘం , విశాఖ ఉక్కు రిటైర్డ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శులచే విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్టీల్ ఎక్సిక్యూటివ్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి.డి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం నాలుగు వేల మంది అధికారులు వున్నారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ క్లిష్ట పరిస్థితుల్లో వుందన్నారు. విజయవాడ, తెలంగాణ, కేరళ, వరద బాధితులకు సాయం కింద త్వరలోనే విరాళం ప్రకటిస్తామన్నారు కూటమి ప్రభుత్వంలు వరద బాధితులను ఆదుకుంటున్నాయని కొనియాడారు. ప్లాంట్ లో 30 వేల శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులు వున్నారని ఏడాది కాలంగా వేతనాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 32 మంది ప్రాణ త్యాగం, రైతులు భూముల త్యాగంతో ప్లాంట్ వచ్చిందని గుర్తు చేశారు. ప్లాంట్ ఉత్పత్తి నాలుగు మిలియన్ టన్నుల నుంచి 2021లో ఆరు మిలియన్ కి ఉత్పత్తి పెంచి లాభాల బాట పట్టిందన్నారు. స్టీల్ ప్లాంట్ విస్తరణకు గనులు లేక సమస్య వుందన్నారు.గనులు అడిగితే ఎన్ఎండిసి గనులు వున్నాయని చెప్పి విస్తరణకు వెళ్ళడం వల్ల ముడి సరుకు కొరత వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. కొవిడ్ సమయంలో కూడా పని చేసి స్టీల్ సరఫరా చేశామని పేర్కొన్నారు. గత మూడేళ్లలో ఏడు మిలియన్ టన్నుల ఉత్పత్తి లేక 35 వేల కోట్లు టర్నోవర్ నష్టం వాటిల్లిందన్నారు. గంగవరం సమ్మె వల్ల ఉత్పత్తి తగ్గి మూడు వేల కోట్ల వరకు నష్టం వాటిల్లిందన్నారు. కోక్ ఓవెన్, బ్లాస్ట్ ఫర్నేస్ దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడ్డామన్నారు. ప్రస్తుతం వర్కింగ్ క్యాపిటల్ ఇబ్బంది కూడా వుందన్నారు. స్టీల్ ప్లాంట్ కి న్యాయం చేయాలని స్టీల్ కార్యదర్శిని కలిశామన్నారు. సెయిల్ లో విలీనం కోసం కృషి చేస్తున్నామన్నారు. విలీనం వల్ల స్టీల్ ప్లాంట్ కి ఎంతో మేలు చేస్తుందన్నారు. దేశంలో ఎనిమిదిన్నర గంటలు పని వేళలు పాటిస్తు,స్టీల్ ప్లాంట్ లో 39 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని తెలియజేశారు. గతంలో 28 వేల కోట్ల టర్నోవర్ తో 1020 కోట్ల రూపాయలు లాభాలు వచ్చాయన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు ప్రభుత్వం మూడు వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. 2007 నుంచి తమకు, 2012 నుంచి కార్మికులకు వేతన సవరణ జరగలేదన్నారు. సెయిల్ ను లక్ష కోట్లతో విస్తరణ చేయమన్నారని గుర్తు చేశారు. దేశంలో గల 350 రకాల ప్రభుత్వ రంగా పరిశ్రమలు వుండగా రెండు క్యాటగిరీలు విభజన చేసి నాన్ స్ట్రాటజిక్ విభాగంలో వుండే పరిశ్రమలు మూసివేత, లేదా అమ్మేయడం చేస్తారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ నాన్ స్ట్రాటజిక్ విభాగంలో వుండడం దురదృష్టకరమన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ప్లాంట్ సమస్య కోసం చర్చించాలని కోరారు.

మీడియా సమావేశంలో స్టీల్ ప్లాంట్ రిటైర్డు స్టీల్ ఎగ్జిక్యూటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్టూరు శ్రీనివాసరావు, ఎస్సీ ,ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఓబీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జోరు వానలో మునిగిన పొలాలను సందర్శించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకి గ్రామాల్లో మునిగిపోయిన పొలాలను అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ జోరు వానలోనూ సందర్శించి వరి పొలాల మునిగిపోవడానికి గల కారణాలను తెలుసుకోవడం జరిగింది.

దీనికి కారణం ఏళ్ల తరబడి ఈ ప్రాంతంలో కాలువలలో పూడికతీత తీయకపోవడం వల్లే ఇలా పొలాలు మునుగుతున్నాయి అనే విషయాన్ని గ్రహించి సంబంధిత ఇరిగేషన్ డి ఈ, ఏఈ అధికారులతో మాట్లాడి తక్షణమే నీరు కిందకి పోయే విధంగా జెసిబి తో పూడికతీత కార్యక్రమాలను చేపట్టమని ఇరిగేషన్, వ్యవసాయ అధికారులును ఆదేశించడం జరిగింది. మొత్తం శంకరం రేబాక, మార్టూరు, తుమ్మపాల మొత్తం దరిదాపులో ఉన్న అన్ని పొలాలను సందర్శిం సందర్శించాలని అధికారులకు సూచించారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణకి శంకరం జనసేన అధ్యక్షులు లక్ష్మినారాయణ, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు పొలాలు ములగడానికిగల కారణాలు వివరించడం జరిగింది, జిల్లా టెలికాం అడ్వైజరి మెంబర్ పీలా విశ్వేశ్వరరావు, పేలా తాతూ నాయుడు అలాగే శంకరం,రిబాక,తుంపాల మార్టూరు గ్రామ జనసైనికులు కూటమి నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.



## హైదరాబాద్ కేంద్రంగా ఉన్న న్యూట్రిషన్ బ్రాండ్ ఫిట్‌డేలో సూపర్ స్టార్ మహేష్ బాబు పెట్టుబడి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశం లో ప్రముఖ న్యూట్రా స్యూటికల్ స్టార్టప్ అయిన ఫిట్‌డే, సూపర్ స్టార్ మహేష్ బాబు కు చెందిన సంస్థ జిఎంబి ఎంటర్ టైన్‌మెంట్ నుంచి వ్యూహాత్మక పెట్టుబడిని అందుకున్నట్లు వెల్లడించింది. పోషకాహారం, ఆరోగ్యకరమైన స్నాక్స్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఫిట్‌డే మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

10,000 కంటే ఎక్కువ స్టోర్‌లలో అందుబాటులో ఉన్న ఫిట్‌డే రిటైల్ మార్కెట్‌లో బలమైన పునాదిని ఏర్పరచుకుంది. మహేష్ బాబు పెట్టుబడి ఫిట్‌డే రిటైల్ కార్యకలాపాలను విస్తరించేందుకు కొత్త మార్కెట్‌లలోకి ప్రవేశించేందుకు తోడ్పడుతుంది. ఈ భాగస్వామ్యం ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడంలో ఫిట్‌డే నిబద్ధతను నిరూపించడమే కాకుండా న్యూట్రాస్యూటికల్ పరిశ్రమలో వృద్ధి, ఆవిష్కరణల కోసం బ్రాండ్ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. మహేష్ బాబు మా సంస్థలో భాగం కావటం ఫిట్‌డే కి విశ్వసనీయత, విజిబిలిటీని పెంచుతుంది, విస్తృత శ్రేణిలో వినియోగదారులను చేరువవుతుంది. పోటీ మార్కెట్‌లో అవకాశాలను పెంచుతుంది.

ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల అతని వ్యక్తిగత ఆసక్తి ఈ పెట్టుబడిని ప్రభావితం చేసింది. బ్రాండ్ లక్ష్యం, అతని విలువలు, నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వినియోగదారుల ప్రవర్తనలో మార్పు కారణంగా భారతదేశ పోషకాహార రంగం గణనీయమైన వృద్ధిని సాధించింది. అవెన్డస్ నివేదిక వెల్లడించే దాని ప్రకారం భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య ఆహార మార్కెట్. ఇది 20 శాతం సిఏజిఆర్ వద్ద విస్తరిస్తోంది, ప్రపంచ సగటు కంటే ఇది 3x అధికం.

## భక్తులను ఆకట్టుకుంటున్న గణేషుడి విగ్రహాలు



రాజాం, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న గణనాథుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. పర్యావరణహిత వినాయక ప్రతిమను రాజాంలో చిన్న చెరువు గట్టు వద్ద స్టోన్స్ వినాయకుడి విగ్రహన్ని తయారుచేశారు. వినాయకుడి వాహనం మూషికంను కుంకుడు కాయలతో చేశారు. అలానే మేదర వీధిలో ముత్యాలతో, బోద్దాంలో ఛాలెంజ్ యూత్ గరిక గడ్డితో వినాయకుడి విగ్రహన్ని తయారు చేశారు.

## జర్నలిస్టుల సేవలు సమాజానికి అవసరం...దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి అవసరమని విశాఖ దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు.

జర్నలిస్ట్ డే సందర్భంగా నగరంలో పని చేస్తున్న పలువురు జర్నలిస్టులను విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సేవలు ప్రభుత్వానికి ప్రజలకు అవసరమన్నారు. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించి జర్నలిస్టులను సన్మానించిన డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కష్ట నష్టాలకు, వ్యయ ప్రయాసలకు ఓర్చి వార్తలు సేకరించి సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులను సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారికి తానెప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. తన రాజకీయ ప్రయాణం పూర్తిగా తనను అభిమానించే జర్నలిస్టు సోదర సోదరీమణుల సహకారంతోనే ముందుకు వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల జీవిత స్వప్నమైన ఇండ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వ పెద్దలను కలుస్తూ గట్టి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది జర్నలిస్టులను దుశ్శాలువలతో సత్కరించి డ్రై ఫ్రూట్స్ బాహూక రించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బదరీనాథ్, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సరఫరా లో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలి



**విజయనగరం:** లారీ జయమానులు ఉచిత ఇసుక సరఫరా లో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని , ఇసుక సరఫరా సాఫీ గా జరిగేలా చూడాలని, లారీ యజమానులకు జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సకహరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని క్రమబద్దీ కరించడానికి ప్రభుత్వం అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటోందని, ప్రజలకు మేలు జరిగేలా లారీ యజమానులు సహకరించాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో లారీ యజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వం పాలసీ పై అవగాహన కలిగించారు. ఆన్లైన్ ద్వారా వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే ఇసుక కోసం కూడా వినియొగదారులు ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇంతవరకు 87 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. ప్రస్తుతం బొబ్బిలి వద్ద 37 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అక్టోబర్ లో మరో రెండు స్టాక్ పాయింట్ల లో 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపారు. లారీలు ఇసుక కోసం గంటల తరబడి ఎదురు చూడవలసిన అవసరం లేదని , ఆన్లైన్ లో బుక్ చేసుకోగానే ట్యాగ్ చేసిన వాహనదారుని మొబైల్ నెంబర్ కు టైం, స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఎప్పటికప్పుడు తెలుగు లో మెసేజ్ అలర్ట్స్ కూడా వస్తాయని, లారీ కెపాసిటీని బట్టి ధర నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేసారు. కొత్త విధానాలను అమలు చేసేటప్పుడు ఇబ్బందులు ఉంటాయని, లారీ యజమానులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పారదర్శకంగా పాలసీ ను అమలు చేయడం జరుగుతుందని, సందేహాలుంటే డిప్యూటీ కమీషనర్ తో ఎప్పుడైనా మాట్లాడవచ్చని కలెక్టర్ లారీ యజమానులకు తెలియజేసారు. లారీ లకు చెల్లింపులు ఏజెన్సీ నుండి గానీ, వినియోగదారుని నుండి గానీ వారు కోరుకున్న విధంగానే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం గరిష్టంగా రోజుకు 20 టన్నుల వరకు ఒక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో సరాసరి రోజుకు 950 మెట్రిక్ టన్నులు బుకింగ్ జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా లారీ యజమానులు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలనీ, లారీ యజమానులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సమావేశంలో మణికుమార్ , మైన్స్ డి.డి. సూర్య చంద్ర రావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, లారీ యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిశిఖర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయండి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్


**పాడేరు:** గిరి శిఖర గ్రామాలు, కొండవాలు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం జిల్లాపై ఎక్కువగా ఉందన్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని స్పష్టం చేసారు. సోమ వారం ఉదయం కలెక్టరేట్ నుండి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, వంతెనలు ఎక్కడ తెగిపోయాయో వెంటనే సమాచారం అందించాలని స్పష్టం చేసారు. ప్రజలు కాలి నడకన, వాహనాలపైన వాగులు గెడ్డలు దాటకుండా చైతన్యవంతం చేయాలని సూచించారు. తెగిపోయిన గెడ్డలు, వాగుల వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించాలని అన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది నిరంతరం కాజ్ వేలు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి నివేదించాలని చెప్పారు. మండలాల్లో వర్షపాతం నమోదు సక్రమంగా చేయాలని పేర్కొన్నారు. పాడేరు డివిజన్లో తొమ్మిది చోట్ల, రంపచోడవరం డివిజన్లో ఏడు చోట్ల రకాపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రమాదాలు తాగునీటి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంటనష్టాలను నమోదు చేయాలన్నారు.

జిల్లాలో ఉన్న ఐదు ఘాట్ రోడ్లలో వాహనాల రవాణాను నిషేదం పొడిగించాలని అన్నారు. నిత్యావసర సరుకులు, అత్యవసర సేవల వహనాలను అనుమతించాలని అధికారులను ఆదేశించారు. రహదారులు పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతి పదికన చేపట్టాలని రాహదారులు భవనాలు, పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న 24 గంటల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రవాణా సదుపాయాలు మొరుగు పరచాలన్నారు. జోలా పుట్టు డ్యాం ఏడు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారని లోతట్టు గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. చింతూరు డివిజన్ శబరి నదికి 38 అడుగుల నీటి మట్టం పెరిగినందున ప్రభావిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించాలన్నారు. రంపచోడవరం డివిజన్ లో అన్ని మండలాలలో నీటి ప్రవాహాలు అధికంగా ఉందని చెట్లు నేలకొరిగే అవకాశం ఉందని అవసరమైన చోట పునరావాసం కల్పించాలని పేర్కొన్నారు. పాడేరు డివిజన్ పాడు పడి భవనాలు, మట్టి నిర్మాణాలు, కల్వర్టులు పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం జి.కె. వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కొండ చరియలు విరిగి పడి మృతి చెందిన కొర్రా 8(20) కుటుంబ సభ్యులకు జాతీయ, రాష్ట్ర విపత్తుల సంస్థ నిబంధనల మేరకు రూ.5 లక్షల ఎక్స్రేషియాను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. మరో ముగ్గురు వ్యక్తులు కొర్రా పండన్న (60), కొర్రా సుమిత్ర (18) కొర్రా సుబ్బారావు (25) గాయ పడ్డారని వారిని సప్పర్ల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలే చేర్పించి చికిత్స అందిస్తున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, డి. ఆర్. ఓ, బి. పద్మావతి, సిపి ఓ ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, వివిద ప్రాంతాల నుండి ఎస్పీ సుమీత్ బర్దార్, ఐటిడి ఏ పివోలు, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు కల్పశ్రీ, సౌర్యమన్ పటేల్, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మెదడుని దెబ్బతీసే లక్షణాలు గుర్తించిన చైనా



కరోనా మహమ్మారి ప్రపంచాన్ని ఎంతలా పట్టి పీడించిందో అందరికీ తెలిసిందే. ఈ వైరస్ సృష్టించిన లాక్‌డౌన్‌లు, ఐసోలేషన్లు అన్నీ ముగిసిపోయి ఇప్పుడిప్పుడే ప్రపంచం మునుపటి సాధారణ స్థితికి చేరుకున్న దశలో.. చైనాలో మరో కొత్త వైరస్‌ను గుర్తించారు. వెట్‌ల్యాండ్ వైరస్ అనే హానికర వైరస్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. మెదడు వ్యాధులకు కూడా దారితీస్తోన్న ఈ వైరస్‌ను 2019 జూన్‌లో మొదటిసారి చైనాలోని జిన్‌జౌ ప్రావిన్స్‌లో గుర్తించారు. వైరస్‌కు గురైనట్టు గుర్తించిన తొలి వ్యక్తి వెస్ట్‌ల్యాండ్ అనే పార్క్‌కు వెళ్లాడు. అక్కడే అతడికి వైరస్ సోకింది. అందుకే దీనికి 'వెట్‌ల్యాండ్ వైరస్' అని పేరు పెట్టారని 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' పేర్కొంది.

2019లో ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియాలో ఉన్న వెస్ట్‌బ్యాంక్ అనే పార్క్‌లో ఓ పేను కాటుకు గురైన వ్యక్తి నిరంతర జ్వరం, పలు శరీర అవయవాలు పనిచేయని లక్షణాలతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాడని జర్నల్ పేర్కొంది. అయితే వైరస్ సీక్వెన్స్‌ను పరిశీలించి 'వెట్‌ల్యాండ్' వైరస్ అని పేరు పెట్టారని పరిశోధకులు పేర్కొన్నారు. గతంలో ఈ వైరస్‌ను గుర్తుతెలియని ఆర్థోనైరోవైరస్‌గా పేర్కొనే వారని చెప్పారు.

**17 మంది రోగులలో వెట్‌ల్యాండ్ వైరస్ గుర్తింపు..**

వెట్‌ల్యాండ్ వైరస్ లక్షణాలు మొత్తం 17 మందిలో ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మొదటి వ్యక్తికి వైరస్ సోకడానికి కారణమైన అదే పార్కును సందర్శించిన వ్యక్తుల్లో ఈ వైరస్‌ను వైద్యులు నిర్ధారించారు. అదే లక్షణాలతో చేరిన వారిలో ఈ వైరస్‌ను గుర్తించారు. దీంతో పెద్ద సంఖ్యలో నమూనాలను స్వీకరించడం మొదలుపెట్టారు. చైనాలోని ఇన్నర్ మంగోలియా, హీలాంగ్జియాంగ్, జిలిన్, లియోనింగ్‌లలో ఈ రోగులను గుర్తించారు. వీరంతా తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు గుర్తించినట్టు అధ్యయనం పేర్కొంది.

**వైరస్ లక్షణాలు ఇవే..**

వెట్‌ల్యాండ్ వైరస్‌కు గురైన అందరిలోనూ ఒకే విధమైన లక్షణాలు కనిపించడం లేదు. అయితే అందరిలోనూ జ్వరం, తలనొప్పి, మైకం, కీళ్లనొప్పులు, వెన్నునొప్పి వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నాయి. కొందరికి చర్మంపై చిన్నగా, గుండ్రని ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు ఉంటున్నాయి. లెంఫాడెనోపతీ అనే లక్షణం కూడా కొందరిలో కనిపిస్తోంది. శరీరంలోని ఒక ప్రాంతంలో కణుపులు వాస్తున్నాయి. మెడ లేదా చంక వంటి భాగాల్లో వాపు కనిపిస్తోంది. అంతేకాదు వెట్‌ల్యాండ్ వైరస్ మెదడుపై కూడా ప్రభావం చూపుతోంది.

# మహోన్నతమైనది హిందూ ధర్మం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచంలో అత్యంత మహోన్నతమైనది హిందూ ధర్మం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. వినాయక చవితి సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం ఆనంద నగర్ కాలనీ మండపంలో జరిగిన ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రపంచంలో అతి పురాతనమైన నాగరికత కలిగిన ధర్మం హిందూ ధర్మం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు దేశ విదేశాల్లోనూ హిందూ ధర్మానికి ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ఇస్కాన్ టెంపుల్ కి వచ్చేవాళ్ళలో అధిక శాతం మంది విదేశీస్తులు ఉన్నారని ఆయన అన్నారు హిందూ ధర్మం శాస్త్రీయంగా సాంప్రదాయంగా అందరూ ఆచరించాల్సిన అంశాలతో కూడుకొని ఉందని అన్నారు. హిందూ ధర్మంలో ప్రకృతిని ,జీవులను , పంచభూతాలను ఇలా ప్రతి అంశాన్ని పూజించి ఒక మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు మానసిక ప్రశాంతత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సిద్ధిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కాలనీ వాసులు మరియు వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సమీర్‌కు, చన్‌ప్రీత్ సింగ్‌కు బెయిల్



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ప్రముఖ ఢిల్లీ వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్ చన్‌ప్రీత్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సమీర్ మహేంద్రును ఈడీ అరెస్ట్ చేసింది. వారు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవడంతో విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురికి ఇప్పటికే బెయిల్ మంజూరు అయింది.

# చంద్రబాబు కృషికి ఎపిజెయూ ప్రశంస

అమరావతి: ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ మీకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ లేఖ.

ఈనెల ఒకటవ తేదీ నుండి నేటివరకు విజయవాడలో బుడమేరు, కృష్ణానది నూరేళ్ళ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో పొంగిపొర్లి వరద నీరు ప్రమాద స్థాయిలో విజయవాడను ముంచెత్తి లక్షలాది కుటుంబాలు చిక్కుకున్న సమయంలో 74 వయసు, ముఖ్యమంత్రి అనేహొదాను కూడా పట్టించుకోకుండా స్వయంగా వరద ప్రాంతాల్లోకి వెళ్లి మీరు కల్పించిన ధైర్యం, సహాయ కార్యక్రమాల్లో భాగంగా వాయు సేన హెలికాప్టర్లు, ఎన్ డి ఆర్ ఎఫ్, మిలటరీ దళాలు, పడవలు,రప్పించటం ఇలా ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకున్న తీరు నభూతో! నభవిష్యతే!!

భయంకర వరదలు చుట్టు ముట్టి విలవిలాడుతున్న విజయవాడ కి నేడు తమ లాంటి యోగ్యులు, సమర్థులు లేకుంటే జరిగే ప్రాణ, ఆస్తినష్టం ఊహిస్తేనే భయం కలుగుతోంది. బెజవాడ దుర్గమ్మ తల్లి మిమ్ములను అందించి ఆపదనుండి కాపాడిందని నేను, నాతోపాటు నా సోదరపాత్రికేయులు, ప్రజలు కూడా నమ్ముతున్నారు.

ఎంతో పరిపాలన దక్షతులైన మీ నేత్రుత్వంలో , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ గారు, లోకేష్ బాబు గారు నిమ్మల రామానాయుడు గారు, హెూమ్ మంత్రి గారు ఇతర మంత్రివర్గ సభ్యులు, పోలీస్, మీడియా మిత్రులు, అధికారులు, మిలిటరీ, ఎన్ డి ఆర్ ఎఫ్, స్వచ్ఛంద సంస్థలు ఇలా ఎందరో, వారి అందరి కృషి ఎనలేనిది.

ఈ సందర్భంగా మీరు చేసిన చొరవకు, సకాలంలో తీసుకున్న చర్యలకు విజయవాడ తో పాటు ఇతర వరదముంపు ప్రాంతాల్లో చేపట్టిన సహాయచర్యలు ఎప్పటికి మరువరు, మరువలేరు, మీకు కనకదుర్గమ్మ తల్లి ఆయురోగ్యాలు ప్రసాదించి పది కాలాల పాటు అధికారం లో వుండి "కొండపైనుండి దుర్గమ్మ ం కొండక్రింద ఉన్న చంద్రన్న " నేత్రుత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చల్లగా వుండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ మీకు మా జాతీయ, రాష్ట్ర యూనియన్ ల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగాపెంట శాంతకుమారి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ మల్లిఖర్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు గౌరవ రాహుల్ గాంధీ గారు ఆమోదంతో ఆదివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ కే సి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పాచి పెంట శాంతకుమారి మాట్లాడుతూ ప్రస్తుతము నేను ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను నామీద ఎంతో నమ్మకం ఉంచి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు పెద్దలు శ్రీ.మల్లిఖర్జున ఖరే ,పార్లమెంట్ లోక్ సభ ప్రతిపక్ష నేత , శ్రీ.రాహుల్ గాందీమరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాకు ఇచ్చిన ఈయొక్క సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రంలో పార్లమెంట్లో,జిల్లాలో నియోజకవర్గంలో గ్రామస్థాయి బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ,నాయకులకు మరియు కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియ జేస్తున్నాను. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటే దిశగా నేటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ వెళ్తామని తెలియజేస్తున్నాను. పదవిని అలంకార ప్రాయంగా కాకుండా ఆచరణ ప్రాయంగా స్వీకరిస్తూ ,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు అందరినీ కలుపుకుంటూ పోతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను అదేవిధంగా నాతోపాటు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఎన్నికైన నాయకులందరికీ పేరుపేరునా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఈ సందర్భంగా మీడియా మిత్రులకు శాంతకుమారి తెలియజేశారు.

## ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాలు ముంపుకు గురైన నేపథ్యంలో అనకాపల్లి పట్టణంలో శంకరం గ్రామం దగ్గరలో ఉన్న బొజ్జనకొండ పరిసర ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ పరిశీలించారు.రైతాంగానికి ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే సొంత నిధులతో ఎక్స్వెయిటర్ ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కంప్యూటర్ శాస్త్రవేత్త ఆర్జి మార్షల్ అవార్డును గాయత్రి విద్యా పరిషత్ ఎం.ఎల్.బి.టి పాఠశాల విద్యార్థులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్త ఆర్జి మార్షల్ అవార్డును గాయత్రి విద్యా పరిషత్ ఎం.ఎల్.బి.టి పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ మేరకు ఈ అవార్డులను గాయత్రి విద్యా పరిషత్ కార్యదర్శి ఆచార్య పి సోమరాజు, ఉపాధ్యక్షుడు ఆచార్య డి దక్షిణామూర్తి, ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బీచ్ రోడ్ లోని పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య పి సోమరాజు మాట్లాడుతూ ప్రపంచ కంప్యూటర్ దిగ్గజం ఆర్జి మార్షల్ వ్యక్తిగతంగా పాఠశాలను సందర్శించి ఈ అవార్డులను ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి ఏటా పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ అవార్డులను అందజేస్తామన్నారు. ప్రశంసా పత్రం నగదును ఇస్తామని చెప్పారు. గత పదేళ్లుగా విద్యార్థులకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. 2024 మార్చ్ లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఏ ఎస్ ఎన్ జి శ్రావ్య శ్రీ, పతివాడ గాయత్రి, ఎం మిహిరా, రాజాన భవ్య, మాకిరెడ్డి సాధ్విక లకు ఈ అవార్డులు లభించాయి. కార్యక్రమాన్ని గాయత్రి విద్యా పరిషత్ సంయుక్త కార్యదర్శి డివిఎస్ కామేశ్వరరావు పర్యవేక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ కే మధురవాణి విద్యార్థులకు అవార్డులను బహుకరించారు. కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా ఓటరు జాబితా తయారు



**పాడేరు:** స్థానిక సంస్థల ఎన్నికలలోపు పక్కా ఓటరు జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా తయారీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితమై జాబితా తయారు చేయడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియకు వెళ్లినపుడు 1686 మంది అందుబాటులో లేరని, 390 మంది తరలి వెళ్లారని, 1387 మంది మృతి చెందారని చెప్పారు. 577 మంది ఓటర్లకు ఫొటోలు సక్రమంగా లేవన్నారు. వాటిని సవరిస్తామని చెప్పారు. డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. మూడు నియోజక వర్గాలలో 2424 మందికి ఒకే విధమైన ఫొటోలు ఉన్నాయని అన్నారు.ఓటరు నమోదుపై బూతు స్థాయి అధికారులకు ఓటరు నమోదుపై శిక్షణ అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, డి. ఆర్. ఓ. బి. పద్మాపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 59 మంది ఫిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం 59 ఫిర్యాదులు రావడం జరిగింది.

సోమవారం సిపి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును స్వయముగా తీసుకొని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకొన్న సిపి.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్.

అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ & అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖబ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్., ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ రోజు నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ గారితో పాటుగా జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ Dr. కే.ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్., గారు నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 59 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# నేడు, రేపు కూడా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగానే వుండాలి





**విజయనగరం:** భారీ వర్షాల ప్రభావం మంగళవారం వరకు వుంటుందని జిల్లాలోని అధికారులు, సిబ్బంది యీ రెండు రోజులూ అప్రమత్తంగా వుంటూ ఎక్కడా ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో గత రెండు రోజులుగా గ్రామం నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అంతా అప్రమత్తంగా వ్యవహరించి ముందు జాగ్రత్తలు చేపట్టిన కారణంగా భారీవర్షాల కురిసినప్పటికీ ఎలాంటి ఘటనలకు తావులేకుండా నివారించగలిగామని పేర్కొంటూ రానున్న రెండు రోజులూ అదే అప్రమత్తత కొనసాగించాలన్నారు. జిల్లా లోని మండల, జిల్లా స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ భారీ వర్షాల అనంతరం చేపట్టిన సహాయక చర్యలపై సోమవారం టెలి కాన్ఫరెన్స్ లో సమీక్షించారు.

ముఖ్యంగా ఈరోజు నుంచి గణేశ్ విగ్రహాల నిమజ్జనాలు గ్రామాల్లో జరిగే అవకాశం వున్న దృష్ట్యా వాగులు, చెరువులు, నదులు, కాల్వల వద్దకు యువత వెళ్లి నిమజ్జనాల్లో పాల్గొనేటపుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, యీ విషయంలో పోలీసు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి జాగ్రత్తలు చేపట్టాలన్నారు. యువత చెరువులు, వాగుల్లో సెల్ఫీల కోసం ఉత్సాహంతో లోనికి వెళ్లేటపుడు ప్రమాదాలు జరిగే అవకాశం వుంటుందని, అందువల్ల ఆయా ప్రాంతాల్లో లోనికి వెళ్లకుండా హెచ్చరించాలన్నారు.జిల్లాలో భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు వెంటనే తాత్కాలిక పునరుద్దరణ పనులు చేపట్టాలన్నారు.

వ్యవసాయ పంటనష్టం అంచనాలు రూపొందించేటపుడు అవసరమైతే డ్రోన్లను వినియోగించి పరిస్థితిని అంచనా వేయాలన్నారు.

చెరువులు, వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నందున వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయకుండా వాటి వద్ద పహరా ఏర్పాటు చేయాలని, అవసరమైతే రాకపోకలు నిలిపివేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశించారు.

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా అన్ని తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

**జిల్లాలో ముమ్మరంగా సహాయక చర్యలు :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మురికి కాల్వల్లో పూడికతీత పనులు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా వీధులను పరిశుభ్రం చేసారు. తాగునీరు కలుషితం కాకుండా రక్షిత నీటి సరఫరా పథకాల ట్యాంక్ లను క్లోరినేషన్ చేసారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేసారు.

పోలీస్, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో రోడ్లు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం అధికంగా వున్నా చోట ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పహరా ఏర్పాటు చేసారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 10 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 10 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితరలి ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీ గారు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు .దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్సై దివ్య పాల్గొన్నారు.


పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన,
ఎంఎస్ఎల్ సోలార్ మరియు ఏపిఈపిడిసిఎల్.





సోలార్ డీసీఆర్స్ పేనల్స్, ఇన్వెర్టు హాట్ డిప్ గేల్వనైజడ్ "ఎం ఎస్ ఆర్ ఈ" వారి గుర్తింపు పొందినవి ఉపయోగించి, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జి మరియు సూర్య మిత్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో శిక్షణ పొందిన నిపుణులు కలిగి, పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు తో విద్యా సంస్థలు, కోర్టులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలపై రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టు లు చేసిన అనుభవం కల్గిన సంస్థ "ఎం ఎస్ ఎల్ సోలార్ కంపెనీ.

ఎం ఎస్ ఎల్ రెన్యూవబల్ ఎనర్జి పవర్ ప్రైవేటు లిమిటెడ్.
విశాఖపట్నం (రిజిస్టర్డ్ ఆఫీస్).
సర్వీస్ సెంటర్ లు
గుంటూరు, ఏలూరు, కాకినాడ హైదరాబాద్.

93470 52341 : వాట్సాప్



Rotary
THE MAGIC OF ROTARY

Invitation

We cordially invite you to the handing-over ceremony of medical equipment to Goutami Eye Institute, Rajahmundry under the Global Grant: 2341270, with the support of RC Morgantown, RID 7545 & TRF

ROTARY CLUB GREATER VISAKHA
RI Dist 3020



CHIEF GUEST
Smt. Daggubati Purandeswari
Member of Parliament, Rajahmundry
President, Bharatiya Janata Party, AP

10:00 AM Thursday | 12 | September 2024



GUEST OF HONOR
Dr. M. Venkateswara Rao
Dist. Governor , RI Dist 3020

Rtn. MD. YASEEN
President

Rtn. CHINTA NETAJI
Secretary

PDG. KISHORE KUMAR
Project contact person



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188


గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.